విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు,శనివారం 31, మే 2025

విద్యుత్ ఘూతానికి మృతి చెందిన రైతును ఆదుకోవాలి

విశాలాంధ్ర-శింగనమల: పుత్తూరు మండల పరిధిలోని సొలవేముల గ్రామంలో వ్యవసాయ పనులు చేస్తూ విద్యుత్ ఘూతానికి గురై మృతి చెందిన రైతు టి.రాజ కుళ్లాయప్ప కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం తన సొంత పొలంలో వ్యవసాయ పనులు చేస్తూ విద్యుత్ ఘూత్కానికి గురై మృతి చెందిన రాజకుల్లాయప్ప మృతి దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం రామాంజనేయులు మాట్లాడుతూ రైతురాజకుళ్ళాయప్ప కుటుంబానికి 25లక్షలు ఎక్స్గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పొలాల దగ్గర రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు విద్యుత్ ఘూతానికి గురికాకుండా విద్యుత్ శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్కో అధికారులు అవగాహన సదస్సుల ద్వారా గ్రామాలలో రైతులకు తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం పుట్లూరు మండల గౌరవాధ్యక్షులు బి.చిన్నకృష్ణుడుయాదవ్, రైతులు శ్రీనివాస్ లు, సూర్యనారాయణ రెడ్డి, ఆంజనేయులు, కుళ్ళాయిరెడ్డి, నారాయణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు బకాయిలు విడుదల చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేసే వివద శానిటేషన్ కార్మికులకు బకాయి పడ్డ వేతనాలు వెంటనే ఇవ్వాలని శుక్రవారం నగర ఏఐటీయుసి ఆధ్వర్యంలో అనంతపురం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటుతో నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు మాట్లాడుతూ మూడు నెలలుగా శానిటేషన్ కార్మికులకు, రెండు నెలలుగా సెక్యూరిటీ గార్డులకు జీతాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. అనేక రూపాలలో మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ , వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టడం జరిగిందని కొన్ని సందర్భాలలో పనులు నిలుపుదల చేశారు. అయినప్పటికీ అధికారులలో చలనం రాలేదని జీతాలు ఇవ్వకపోతే కార్మికులు జీవనము ఎలా కొనసాగారని కృష్ణుడు ప్రశ్నించారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ సమస్యలు ఏళ్ళ తరబడి పరిష్కారానికి నోచుకోక కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు, రాష్ట్ర ప్రభుత్వం రూ.16వేలు వేతనం ఇవ్వాలని ఎంఒయులో పొందుపరిచినా కాంట్రాక్టర్లు ఓక్కో ప్రాంతంలో ఓక్కో విధంగా వేతనాలు ఇచ్చారన్నారు. కార్మికులందరికి సమాన వేతనాలు అందించాలని లేని పక్షంలో దశలవారీగా ఆందోళనలకు పిలుపునివ్వడం జరుగుతుందన్నార. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నాయకులు భార్గవి, పొన్నూరు, అంజలి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వద్దు.. చేతి సంచి ముద్దు

విశాలాంధ్ర-గుంతకల్లు: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 2025 జూన్ 5 తేదీ లోపల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించాల్సి నటువంటి స్పెషల్ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం స్థానిక పాత గుత్తి రోడ్డులో కూరగాయల మార్కెట్ లో గుంతకల్ మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొని, ఆయన మాట్లాడుతూ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించవలసిన వివిధ రకాల చేతి సంచులు క్యారేజ్ బ్యాగులను క్లాత్ కవర్లు ప్రజలకు అవగాహన కల్పించి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది టి పి ఆర్ ఓ జి మోహన్, శానిటరీ ఇన్స్పెక్టర్ అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వీరభద్రుడి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-ఉరవకొండ : విడపనకల్లు మండలం ఉండబండ వీరభద్ర స్వామి దేవాలయ హుండీని శుక్రవారం దేవదాయ శాఖ అధికారులు లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ పది నెలల కాలంలో భక్తుల నుంచి స్వామివారికి రూ.12,63,028 ఆదాయం తో పాటు ఏడు గ్రాముల బంగారం, 200 గ్రాముల వెండి వచ్చినట్లు తెలిపారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి ఎం.వన్నూరు స్వామి పర్యవేక్షణలో హుండీ లెక్కించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్తూర్ ఏపీజీబీ బ్యాంక్ సిబ్బంది, పాల్తూరు ఎస్సై మురహరి, పోలీస్ సిబ్బంది,టిడిపి నాయకులు హెచ్చి.వన్నూరు స్వామి, ఉండబండ గ్రామస్తులు,భక్తాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక తరలింపులో జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ మండల పరిధిలోని ఇసుక రేవుల నుండి తరలించే వాహనదారులు జాగ్రత్త పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గాలికాలం మొదలైంది. ఈ గాలి వేగానికి వాహనాల్లో తరలిస్తున్న ఇసుక రేణువులు వెనక వచ్చే వాహనాల వారి కళ్ళల్లోకి ప్రక్కన నడుస్తున్న ప్రజలు కూడా పడుతున్నట్లు ప్రజలు ఆందోళన చెందుతున్నారు, కనుక వాహనాల్లో ఇసుక తరలించే సమయంలో వాహనదారులు ఇసుక పైన పట్టాలు కప్పుకుని ఇసుకను తరలించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాహనదారులకు ఈ విషయాన్ని తెలుపగలరని ప్రజలు కోరుతున్నారు.

40శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తన కాయలు

విశాలాంధ్ర-బొమ్మన హాల్ : ఖరీఫ్ 2025 సీజన్‌కు గాను బొమ్మన హాల్ మండలానికి 500 క్వింటాళ్లు వేరుశనగ విత్తన కాయలను కేటాయించినట్లు శుక్రవారం మండల వ్యవసాయ అధికారి సాయికుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వేరుశనగ పంట సాగు చేయాలనుకున్న రైతులు రైతు సేవ కేంద్రాల వద్ద ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్ పుస్తకం తీసుకువెళ్లి సదరు రైతు సేవ కేంద్రం సిబ్బంది ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేయడమైనది. క్వింటాలు పూర్తి ధర రూ.9300 కాగా, అందులో 40 శాతం సబ్సిడీ పోను క్వింటాలు రైతు రూ.5580 చెల్లించాల్సి ఉంటుంది. 30 కేజీల సంచి ఒక్క ధర రూ.1675 అర్ధ ఎకరా వరకు భూమి కలిగి ఉన్న రైతుకు ఒక బ్యాగు, అర్ధ ఎకరా నుంచి ఒక ఎకరా లోపు భూమి కలిగిన రైతుకు రెండు బ్యాగులు, ఎకరా పైన భూమి కలిగిన రైతులకు గరిష్టంగా మూడు బ్యాగులు పంపిణీ చేస్తామని తెలిపారు. రైతులు ఆధార్కు లింక్ అయిన మొబైల్ నెంబర్ ను కూడా తీసుకెళ్లి ఓటిపి ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చును. పూర్తిస్థాయిలో విత్తన కాయలను దిగుమతి చేసుకున్న తర్వాత పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పురంలో మహిళలపై దాడి

మున్సిపల్ కమిషనర్, ప్రైవేట్ సిబ్బంది దౌర్జన్యం

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: అనంతపురం నగరంలో మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు చలించిపోయే విధంగా మహిళలపై దాడి జరిగిన దృశ్యం వెలుగులోకి వచ్చింది. పాతూరులో ఉన్న ఓ చిన్న కిరాణా అంగడిపై ఈ దాడి చోటుచేసుకుంది. "శానిటరీ సిబ్బంది"గా సొంతించుకున్న నలుగురు వ్యక్తులు, కమిషనర్ ప్రత్యేక ఆదేశాలపై వచ్చినట్లు సమాచారం. అయితే, వారు ఏ అధికారిక గుర్తింపు లేకుండానే అంగడిలోకి చొచ్చుకెళ్లి, మహిళలను భయభ్రాంతులకు గురిచేసి, అసభ్యంగా మాట్లాడుతూ శారీరకంగా గాయపరిచినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే, ఆ నిన్నటి రోజున మధ్యాహ్నం సమయంలో, ఒక మహిళ వారి కిరాణా దుకాణంలో పనిచేస్తుండగా, హఠాత్తుగా వచ్చిన ఆ నలుగురు వ్యక్తులు ఏవైనా అధికారిక నోటీసులు లేకుండానే వారి పై చార్జీలు వేస్తూ గొడవకు దిగారు. అడ్డుకోవడానికి ప్రయత్నించిన మహిళలపై అసభ్యంగా మాట్లాడి, తోసి వేసి గాయపరిచారు అని బాధితులు కన్నీళ్ల మధ్య వర్ణించారు. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఇది ఇక్కడితో ఆగలేదు. స్థానిక ప్రజలు సంఘటనపై స్పందిస్తూ, "ఒక మున్సిపల్ అధికారికి ఇటువంటి ప్రైవేట్ సైన్యం అవసరమా మహిళలపై దౌర్జన్యానికి ఇది ఏ రకంగా న్యాయం అధికార దుర్వినియోగానికి ఇదే నిదర్శనమా" అని నిలదీశారు. బాధితుల కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి కేసు నమోదు కాలేదట. ఈ ఘటనపై ఇంకా మున్సిపల్ కమిషనర్ నుండి ఎలాంటి స్పందన రాలేదు. పైగా, ఉన్నతాధికారులు కూడా ఇప్పటివరకు స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మహిళలపై దాడి చేసిన వ్యక్తులపై శీఘ్ర విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

యోగతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

విశాలాంధ్ర-అనంతపురం: నగరంలోని హౌసింగ్ బోర్డు లోని అభయాంజనేయ దేవాలయం ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ ఓ.డా.ఈబి దేవి,హౌసింగ్ పిడి శైలజా ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, డా లాల్యా నాయక్ ,యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్ ,వైద్య, హౌసింగ్ శాఖల అధికారులు, పతాంజలి సంస్థ రవి కుమార్, వారి సిబ్బంది, వివేకానంద సంస్థ రాజశేఖర్ రెడ్డి, బ్రాహ్మకుమారీ శారద ,హౌసింగ్ బోర్డు ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ నగర ప్రజలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర మరుయు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా

కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యోగ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆర్ట్స్ కాలేజ్ వివేకానంద యోగా సెంటర్ యోగ గురువు వై.ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి కోటలో యోగాంధ్ర శిక్షణ

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం ప్రాచీన గుత్తి కోటలో జూన్ 2న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ హాజరు కానున్నారు. ఈ సందర్భంగా మండల అధికారులు పుర ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని యోగాంధ్ర కార్యక్రమంలో విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్ ఓబులేసు జిల్లా పర్యాటక అధికారి జయకుమార్ బాబు గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయ భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక కేంద్ర పురావస్తు శాఖ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 8:30 నుండి 10 గంటల వరకు యోగ మాస్టర్ కృష్ణయ్య, రామకృష్ణ అధ్యక్షతన యోగాసనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా, మేనేజర్ రాంబాబు, రెవెన్యూ అధికారులు సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ ఉద్యోగులు, కేంద్ర పురావస్తు శాఖ ఉద్యోగులు, పర్యాటకశాఖ ఉద్యోగులు, గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ నాయకుల పరిశీలనతో.. కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గుంతకల్లు: జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ గురువారం గుంతకల్ ప్రభుత్వ ఆసుపత్రిని రాత్రి సమయంలో మారువేషంలో వచ్చి ఆసుపత్రిలో తిరిగి అంబులెన్స్ డ్రైవర్స్‌ని 'సిస్టర్స్‌ని' వాచ్మెన్స్ల'ని డాక్టర్స్‌ని, పేషెంట్లు దగ్గర సమాచారం తెలుసుకుని అధికారికంగా తగు నిర్ణయాలను తీసుకోవాలని డిసిఎంఓకి ఉత్తర్వులు పంపించారు. మొన్న సీపీఐ ఆధ్వర్యంలో హాస్పిటల్ పరిశీలన నిర్వహించారు. అనంతరం సీపీఐ నాయకులు ప్రసాద్ ,గోల్డ్ నూర్ బాషా మాట్లాడుతూ హాస్పిటల్లో కలెక్టర్, సీపీఐ నాయకులు పరిశీలన చేసిన అనంతరం మార్పు జరిగిందని సూపర్నెంట్ అజేంద్రరావు అడగగా ప్రైవేట్ అంబులెన్స్‌ని హాస్పిటల్లోనికి రానివ్వట్లేదని సెక్యూరిటీ గార్డ్ ఎక్కడ నియమించారో అక్కడే వాళ్ళ డ్యూటీని నిర్వహించేలా చూడాలని అన్నారు. కలెక్టర్ తనిఖీకి వచ్చినప్పుడు రామ్ చంద్ర అనే సెక్యూరిటీ గార్డ్ అక్కడ లేనందువలన అతనికి మేమో ఇవ్వాలని డొనేట్

చేసిన అంబులెన్స్‌ని మరమ్మతులు చేసి వాడకంలోకి తీసుకురావాలని ఆదేశించారని వివరించారు. బెడ్లపైన దుప్పట్లు గురించి అడగగా కొన్ని దుప్పట్లు పేషెంట్లు దొంగిలించారని మిగతా వాటిని ధోబి సెంటర్లో ఉతకడానికి తీసుకెళ్లారని మరికొన్ని కొరత ఉండడం వలన జిల్లా హెడ్ క్వార్టర్‌కి సమాచారం ఇచ్చి మరి కొన్ని తిప్పించుకుంటామని వివరించారు. కలెక్టర్‌ని హాస్పిటల్ అధికారులపై ఒత్తిడి పెంచే విధంగా చూడాలని సీపీఐ నాయకులు కోరారు.

విద్యుత్ శాఖలో ఖాళీలను భర్తీ చేయండి

విశాలాంధ్ర-అనంతపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న 10వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయాలని కోరుతూ అనంతపురం ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ మలోలాకు ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సంతోష్ కుమార్ శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి ,పంపిణీ, సరఫరా సంస్థలలో దాదాపు పదివేలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. దీంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులుపై పని భారం పడుతున్నది పనిభారంతో ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్నారన్నారు. ప్రతి సంవత్సరం డిగ్రీ పట్టభద్రులై నిరుద్యోగులుగా ఉద్యోగాల కోసం చాలా సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు అని పేర్కొన్నారు. విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయటం వలన ప్రస్తుతం పని చేస్తున్న ఉద్యోగులు పని భారం తగ్గించడంతో పాటు ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి కావున విద్యుత్ శాఖలలో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. జెన్ కోలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి 379, జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ బి 1761, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ బి 33, జూనియర్ అసిస్టెంట్ బి110 వీటితో పాటు సబ్ ఇంజనీర్, ఆఫీస్ సబార్డినేటర్ కలిపి దాదాపు 2500పై చిలుకు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి ట్రాన్స్‌కోలో అసిస్టంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌బి 498, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ బి 47, జూనియర్ అసిస్టెంట్ 114, జూనియర్ లైన్ మెన్‌బి 1019, అసిస్టెంట్ బి41, ఆఫీస్ సబార్డినేటర్, ఆఫీస్ అసిస్టంట్ బి 187 ఇతర ఉద్యోగాలు కలిపి 2000పై చిలుకు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. ఎస్ పిడిసి ఎల్ లోఅసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

బి181, జూనియర్ అకౌంటు ఆఫీసర్ బి67, జూనియర్ అసిస్టెంట్ బి739, జూనియర్ లైన్మాన్ బి1846 , జూనియర్ లైన్మెన్ గ్రేడ్ 2 బి182 వీటితో పాటు షిఫ్ట్ ఆపరేటర్లు కలిపి 3500 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. సీపీడీసీఎల్‌లో అసిస్టంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌బి 87, అసిస్టంట్‌బి4, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ బి 352, జూనియర్ లైన్మెన్ బి 1136, ఆఫీస్ సబార్డినేటర్, ఆఫీస్ అసిస్టంట్ బి 13. వీటితో పాటు షిఫ్ట్ ఆపరేటర్లు కలిపి 2000పై చిలుకు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఏపీడీసీలో అసిస్టంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌బి 158, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ బి 55 , జూనియర్ అసిస్టెంట్ 592, జూనియర్ లైన్ మెన్‌బి 1517, ఆఫీస్ సబార్డినేటర్, ఆఫీస్ అసిస్టంట్ బి 40 వీటితో పాటు షిఫ్ట్ ఆపరేటర్ లు కలిపి 2500పై చిలుకు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, సరఫరా సంస్థలలో పైన తెలిపిన ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్న ప్రాథమిక సమాచారం ఉందన్నారు. వాటిని భర్తీ చేయాలని కోరారు ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ నాయకులు శ్రీనాథ నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవలోనే తృప్తి : ఎంపీడీవో

ఉద్యమాల కోసం ఆయన లక్ష్యమే మారిపోయింది

సమస్యల పరిష్కారానికి ఎన్నో ఉద్యమాలు

తనదైన శైలిలో గ్రామల అభివృద్ధి

విశాలాంధ్ర-గుంతకల్లు: ఎంతటి భూస్వామి అయినా ప్రజా సేవలోనే తృప్తి ఉంటుందని ఎంపీడీవో శ్రీకాంత్ చౌదరి తెలిపారు. త్వరలో ఆయన పదవి విరమణ కాబోతున్న సందర్భంగా ఆయన విశాలాంధ్రతో ముచ్చటిస్తూ చదువుకునే రోజుల్లో కమ్యూనిస్టు పార్టీల ఉద్యమాలకు ఆకర్షితుడై డాక్టర్ కావాలన్న లక్ష్యాన్ని వదులుకొని ఉద్యమాలలో చురుగ్గా పాల్గొంటూ విద్యార్థుల సమస్యలపై ఎనలేని పోరాటం చేశారన్నారు. అన్నలు ఇద్దరు ఒకరు ఎస్సై, ఒకరు రైల్వే ఉద్యోగం సంపాదించడంతో కుటుంబ కారణాల రీత్యా ఉద్యమాలు వదిలి 1998లో కర్నూలు జిల్లా అవుకు జడ్పీ పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగ సంపాదించారు. అక్కడ మొదలైన ఆయన ఉద్యోగ ప్రస్థానం 1995లో నందికొట్కూరు ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గాను, 2014లో అనంతరం జిల్లా గుంతకల్లు మండలంలో ఇఓ ఆర్‌డిగాను,



2023 ఎంపీడీవోగా పదోన్నత పంది అనంతపురం జిల్లాలోని ముదిగుబ్బ,కదిరి, గుంతకల్లు మండలాలలో ఆయన సేవలందించారు. ఒకవైపు రాజకీయ ఒత్తిళ్లు, మరోవైపు ఉన్నతాధికారుల ఆదేశాలతో సాధారణ ఉద్యోగులు ఎన్నో ఒడిదుడుకులకు గురవుతుంటారు అయినా ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంతో ఆనందంగా ఉంటుందని ఆయన తెలిపారు. కర్నూలు జిల్లాలోని లద్దగిరి కొట్టాల మారుమూలు గ్రామం, తల్లి పేరు రామ లక్ష్మమ్మ, తండ్రి పేరు రంగయ్య ఈ దంపతులకు ముగ్గురు కుమారులు, ఒక కూతురు. వీరిది ఉమ్మడి కుటుంబం ఈ కుటుంబంలో 70మంది కుటుంబ సభ్యులు, చిన్నాన్నలు, పెదనాన్నలు, వారి పిల్లలు వారి కోడళ్ళు పెద్ద కుటుంబం. 150 ఎకరాల మెట్ట భూమి, ఆ కుటుంబంలోని అన్నదమ్ములలో రంగయ్య చిన్నవాడు, చదువు మీద చాలా మక్కువ కానీ తండ్రి ఒప్పుకోలే దు, గుంతకల్లు మండలంలోని జి.కొట్టాల గ్రామం చెందిన రంగప్ప చౌదరి అనే ప్రాథమిక విద్య నేర్పిన గురువును ఆశ్రయించి రంగయ్య విద్యాభ్యాసం కొన సాగించారు. ఉపాధ్యాయ ఉద్యోగం సంపాదించారు. వివాహనం తరం రామలక్ష్మమ్మతో కుటుంబ పోష ణకు ఆయన జీతం మొత్తం అప్పగించేవారన్నారు. రామలక్ష్మమ్మ పశు పోషణలో నిష్ణాతురాలు కావడంతో ఒట్టిపోయిన ఎట్టి సేద్యం వీడకుండా ఉమ్మడి కుటుంబాన్ని పోషించేదన్నారు. అప్పటి కరువుకాలం కుటుంబ పోషణకు పెద్ద దిక్కుగా ఉంటూ ఆమె పడిన కష్టాలను గుర్తు చేసుకున్నారు. ఇక ఆయన జీవితంలో మొదటి ప్రస్థానం ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా ముగిసిందని ప్రతి ఉద్యోగి కూడా రిటైర్మెం ట్ అన్నది సెకండ్ ఇన్నింగ్‌తో ప్రారంభం అవుతుంది అన్నారు. దేవుడి దయవల్ల ఈ జీవిత రెండవ ప్రస్థానం కూడా విజయవంతంగా కావాలని ఆయన ఆకాంక్షించారు.

రేషన్ షాపులో తనిఖీలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొన్నూరు, వన్నళ్లి గ్రామాలలో రేషన్ షాపులో శుక్రవారం బొమ్మనహాళ్ తహసీల్వార్ మునివేలు తనిఖీలు చేశారు. నిత్యవసర సరకులు జూన్1 నుండి రేషన్ షాపులో పంపిణీ చేయాలని వివరాలను యాప్లో పక్కాగా నమోదు చేయాలని డీలర్లకు సూచించారు. డీలర్లు ఈ పాస్ మిషన్లో అప్డేట్ చేసులకోవాలని తెలిపారు. సమయానిక షాపులు ఉండి ప్రజలకు బియ్యం పంపిణీ జరగాలని సూచించారు. అక్రమాలకు పాల్పడుతున్నాట్లు తెలితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రామన్న, డీలర్లు వివెల్ రామంజినేయులు, అనంద్, ముక్కన్న, కెపి రాజశేఖర్ తదితరలు పాల్గొన్నారు.

ఇంగ్లీషు ఉపాధ్యాయుల ధర్నా ..

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: ఇంగ్లీష్ పదోన్నతులు ముందు ఉన్న ఖాళీలు 230 ఇవ్వాలని కేవలం 19 మాత్రమే ఉన్నాయి అనడం అన్యాయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. దీనిని నిరసిస్తూ మీరు చేస్తున్న ధర్నా కార్యక్రమం శుక్రవారంతో రెండోవ రోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు జి.సూర్యుడు, చంద్రశేఖర్, నాగభూషణ, జయరాం నాయక్, జయపాల్ నాయుడు, సురేష్, నరసింహులు, మురళి, భాస్కర నాయుడు, రవి,మహిళ ఉపాధ్యాయినీలు విజయ శ్రీ, పరిమళ, తులసి, మాధవి, ఆదిలక్ష్మి, కౌసర్ బాను మద్దతు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్టియు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు నాగేంద్ర, పి.ఆర్. టి.యు నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ ఇ ఎఫ్ నాయకులు నారాయణ నాయక్, జయరాం నాయక్, వై య ఆర్ టి యఫ్ నాయకులు నాగిరెడ్డి, శ్రీనివాసులు,రవినాయక్,నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహనుండాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: గ్రామీణ ప్రాంతాలలో రాజ్యాంగంలో ఉన్న చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బొమ్మనహాళ్ తహశీల్దార్ మునివేలు, ఎస్ఐ నబీరసూల్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోవిందవాడ గ్రామంలో ఆర్డీటీ కాలనీలో ఉన్న గ్రామస్థులతో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రాజ్యాంగంలో ప్రత్యేక చట్టాలు ఉన్నాయని ఈ చట్టాలపై ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలు అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్యవివాహాలు చేసినా, వారిని ప్రోత్సహించినా కఠినచర్యలు తీసుకుంటామని బాలికలను బాగా చదివించాలని తహశీల్దార్, ఎస్ఐ చెప్పారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అపరిచితుల నుండి ఫోనా కాల్స్ వచ్చినా పట్టించుకోకూడదని తెలిపారు. గ్రామాలలో అందరూ ఐకమత్యంతో జీవనం సాగించాలని అల్లర్లకు, గొడవలకు దిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శాం తకుమారి తదితరులు పాల్గొన్నారు.

నేడు కెఎంసీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం శనివారం ప్రమాణ స్వీకారం చేయనుంది. కమిటీ చైర్మన్‌గా బి లక్ష్మీదేవి రమేష్, వైస్ చైర్మన్‌గా కోనంకి రాజశేఖర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ముత్యాలమ్మ, ఉమాదేవి, భారతి, మంజుల, హనుమంత రెడ్డి , రాజేష్, ధను నాయక్, కుబేర్ యాదవ్, పుష్పావతి, నారాయణ , ఓబయ్య, బలరాం, రాజేష్‌ను ప్రమాణ స్వీకారం చేయనున్నారు. స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నారు. నియోజకవర్గంలోని టిడిపి ప్రజాప్రతినిధులు ,నాయకులు, కార్యకర్తలు, కూటమి పార్టీలైన బిజెపి, జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్ కోరారు.

డ్రైడే ఫ్రైడేను పరిశీలించిన శ్రీనివాసులు

విశాలాంధ్ర-యాడికి: చుక్కలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్‌ను చుక్కలూరు మెడికల్ అధికారి డాక్టర్ లావణ్య ఆధ్వర్యంలో శుక్రవారం తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు పరిశీలించారు. ల్యాబ్ లోని రికార్డులను మైక్రోఫోన్ తనిఖీ చేసి ల్యాబ్ టెక్నీషియన్ నాగజ్యోతికి రికార్డులు అన్ని సక్రమంగా ఉంచుకోవాలని తెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుక్కలూరుకు జ్వరంతో వచ్చిన వారందరినీ మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ చికెన్ గునియా పరీక్ష లు నిర్వహించాలన్నారు. అనంతరం చుక్కలూరు వన్ సచివాలయం లో డ్రై డే ఫ్రైడే పరిశీలించారు. అక్కడ ప్రజలకు ప్రతి శుక్రవారం ఇంటిలోని నీటితొర్లను శుభ్రంగా కడుక్కొని ఒక గంట ఆరబెట్టిన తర్వాత తొట్లలో నీరు నింపు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు మరియు మేలు సూపర్వైజర్ ఎంపీ నారాయణ ఫిమేల్ సూపర్వైజర్ హేమలత ల్యాబ్ టెక్నీషియన్ నాగజ్యోతి ఆశా కార్యకర్తలు సుజాత రాజేశ్వరి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ గదులకు విరాళం

విశాలాంధ్ర-గుత్తి: కోటలో వెలసిన ప్రాచీన రేణుక ఎల్లమ్మతల్లి ఆలయ ప్రాంగణం వెలుపల ఉన్న నిర్మాణంలో గదుల నిమిత్తం గాను ఒక లక్షా నూటా పదహార్లు రూపాయలను (100116/-రూ.)లక్ష్మి నగర్ అనంతపురంకు చెందిన కీర్తి శేషులు బి. వెంకటస్వామి ధర్మపత్ని కీర్తి శేషులు బి.గిరమ్మ కుటుంబ సభ్యులు విరాళాం అందజేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని విజన్ హైస్కూల్ లో ఏషియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ స్టేట్ కోఆర్డినేటర్ పి.శ్రీనుబాబు, జిల్లా ట్రైనర్ కె.రమేష్ బాబు సైబర్ నేరాలపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు పెరిగిపో తున్నాయని తెలిపారు. ప్రతిఒక్కరూ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా అప్రమత్నంగా ఉండాలన్నారు.ఫోన్లో ఎవరైనా బ్యాం కు ఖాతాల వివరాలు లేదా ఓటీపీ అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పకూడదన్నారు. అదేవిధంగా ఫోన్ లేదా మెయిల్ ద్వారా వచ్చే వెబ్సైట్లను ఓపెన్ చేయవద్దన్నారు. దీంతో సైబర్ నేరగాళ్లు మన ఫోన్లు, కంప్యూటర్లు హ్యాక్ చేసి డాటా మొత్తం సేకరిస్తారన్నారు. ప్రతిఒక్కరు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణ స్వామి, విజన్ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్, కుండా లక్ష్మీనారాయణ, సుధాకర్ .లింగం చంద్రశేఖర్,శివ కోటి మురళి, తిరుమలేశ్, కాకతీయ శివ ప్రసాద్ రవి చలమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు,శనివారం 31, మే 2025

నాణ్యతా లోపం..!

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానము నందు ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్ లో పరికరాలు నాణ్యత లోపంతో వ్యాయామదారులు వ్యాయామాలు చేస్తుండగాని పరికరాలు విరిగి పడుతున్నాయి. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ప్రారంభించి రెండు నెలల కాకముందే రెండు పరికరాలు విరిగిపోయినాయి, నాణ్యత లోకము నాణ్యమైన వస్తువులు వేయకపోవడం వలన ఈ దుస్థితి ఏర్పడిందని పర్యవేక్షకుల నిర్వహణ కొరబడటం వలన ఓపెన్ జిమ్ కు భద్రత కరువైన నందున పరికరాలు దెబ్బతింటున్నాయని వాటిని మంచి నాణ్యత గల వస్తువులు వేయడంలో కాంట్రాక్టర్లు పూర్తిగా శ్రద్ధ కనపరచకపోవడం అధికారులు కూడా వాటి మీద పూర్తి శ్రద్ధ చూపించకపోవడంతో నాణ్యమైన వస్తువులు వేయకపోవడం వలన ప్రజలు వ్యాయామం చేస్తుండగాని పరికరాలు విరిగిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు వీటి మీద తగిన డిపార్ట్మెంట్ శ్రద్ధ వహించి నాణ్యమైన వస్తువులు వేయించాలని ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే వస్తువులు నాణ్యత లోపించడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని ప్రభుత్వము ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రజల వ్యాయామం కోసం ఇలాంటివి నిర్ణయిస్తే కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంతో నాణ్యత లోపం గల వస్తువులు వేసి వెళ్లిపోవడం వలన ఇలాంటి దుష్ఫలితాలు కలుగుతున్నాయని కావున అధికారులు వెంటనే వీటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సర్వే నెంబర్ 650-2పై వేగవంతంగా చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో 650-2,సర్వే నెంబర్లో మాకు న్యాయం చేయాలని కోరుతూ జాయింట్ కలెక్టర్కు సీపీఐ నాయకులు ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రీషియన్స్ కార్మికులు పర్యటనలో భాగంగా వచ్చిన జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, ఏఐటీయుసి నాయకులు ఎర్రం శెట్టి రమణ, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ మాట్లాడుతూ ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికుల సమస్యల మీద గత మూడు నెలలుగా ఉద్యమాలు చేస్తున్న సరే అధికారుల్లో ఎటువంటి స్పందన లేకపోవడం దారుణం అన్నారు. ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర గత పది రోజుల నుండి రిలే దీక్షలు చేస్తున్న కూడా రెవెన్యూ అధికారులకి కార్మికుల దీక్షల దగ్గరకు వచ్చి కనీసం మీ సమస్యలు పట్టించుకోకపోవడం సమంజసమేనా అని వారు ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యంగా ఉండుటలో నాకు అర్థం కావడం లేదని తెలిపారు. 650-2,సర్వే నెంబర్లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులకు కేటాయించిన భూమిలోఎవరైతే అనర్హులు ఉన్నారో వారిని గుర్తించి వారి డూప్లికేట్ పట్టాలని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎవరైతే అర్హులైన కార్మికులు ఉన్నారో వారికి వెంటనే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ గారిని కోరడం జరిగింది అని తెలిపారు. తదుపరి జేసి ఆదేశాల మేరకు తాసిల్దారును పిలిపించి 650-2 సర్వే నెంబర్లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికుల సమస్యలపై చర్చించడం జరిగింది అని తెలిపారు. చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, ప్లంబర్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, మసూద్, రామకృష్ణ, రామసుబ్బయ్య, వేణుగోపాల్, నాగేంద్ర, చిన్న, జనార్దన్,పీరా, సురేంద్ర, మహిళా సమాఖ్య లీడర్స్ లింగమ్మ, ఈరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు ఇచ్చేదెపుడు..?

విశాలాంధ్ర-కదిరి : ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టో చెప్పిన విదంగా నిరు పేదలకు ఇచ్చిన హామీ ఎప్పుడు నెరవేరుస్తారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ తెలిపారు. శుక్రవారం సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో 3సెంట్లు, పట్టణ,నగర ప్రాంతాలలో 2,సెంట్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ప్రభుత్వం అందజేయాలని కోరుతూ జూన్ 2న తేదీన జిల్లాలోని అన్ని తహసీల్దార్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా చూడాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కదిరి డివిజన్ కార్యదర్శి నల్లజోడు పవన్ కుమార్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మధు నాయక్, పట్టణ కార్యదర్శి ఎస్ కే లియాకత్ ఆలీ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జాయింట్ సెక్రెటరీ రమణ, రైతు సంఘం సహాయ కార్యదర్శి చంద్ర, సీపీఐ టౌన్ సహాయ కార్యదర్శి అదేప్ప పాల్గొన్నారు.

నేడే పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల వ్యాప్తంగా పింఛన్లను శనివారం పంపిణీ చేయడం జరుగుతుందని. ఎంపీడీవో నటరాజు తెలిపారు. ఆదివారం సెలవు కావడంతో వీటిని ఒకరోజు ముందు గానే పింఛన్లను వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఆయా గ్రామాల్లోనే లబ్ధిదారుల ఇంటి వద్దకే సచివాలయ సిబ్బంది వెళ్లి ఆ డబ్బులను అందజేస్తారన్నారు.

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ఒక రోజు ముందుగానే సామాజిక పెన్షన్ల పంపిణీ చేపట్టనున్నట్లు ఎంపిడివో పార్థసారథి పేర్కొన్నారు. జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో శనివారం ఉదయం నుంచి సచివాలయ సిబ్బంది ద్వారా వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వంద శాతం పంపిణీ శనివారం రోజునే చేయాలని సిబ్బందికి ఆదేశించామని తెలిపారు.

అక్కమ్మ జాతరకు ఆహ్వానం

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు మండల కేంద్రంలో జూన్ నెల 2వ తేదీన జరగనున్న (శ్రీ సప్తమాతృక) ఏడుగురు అక్కమ్మ గార్ల జాతర మహోత్సవానికి తప్పక హాజరు కావాలని ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు అయిన వీరయ్య, శ్రీనివాసులు, బాలాజీ, తదితర నాయకులకు, అదేవిధంగా వైయస్సార్సీపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డిని శుక్రవారం ఆహ్వానించారు, ఈ సందర్భంగా వాల్మీకి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నేత్రపర్వంగా నిర్వహించే అక్కమ్మ జాతరకు అన్ని పార్టీలు నాయకులు హాజరుకావాలని కోరారు, ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, ముద్దన్న, నాగేంద్ర, వాల్మీకి సోము, సత్యనారాయణ, రామాంజి, జగదీష్, రాజు, అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: చట్టాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని మేజర్ పంచాయతీ సర్పంచ్ రాధా నాగరాజు తెలిపారు. శుక్రవారం కొత్త చెరువులోనే ఎస్సీ కాలనీలో ఆర్డిటి పాఠశాలలో పౌర హక్కుల పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రజలు కలిసి మెలిసి ఉండాలన్నారు రాజ్యాంగంలో ప్రతిపాదించిన హక్కులను విధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు నిర్వహిస్తే 1098కి సమాచారం అందజేయాలన్నారు. డీవీఎంసీ మెంబర్లు రామాంజనేయులు, గంగాధర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత, విఆర్ఓ నజీర్, ముత్యాలప్ప, వీఆర్ఏ గంగాధర్ ,తదితరులు పాల్గొన్నారు

కరువు సీమలో ఉచిత వివాహాలు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల పరిషత్ అధ్యక్షులు గీతా రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలో శనివారం ఆయన నిర్మించినటువంటి నూతన సాయి గీత కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల ప్రజలు మాజీ మంత్రులు మాజీ ప్రజాప్రతినిధులు వేలాదిమంది హాజరుకానున్నారని గీత రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కన్వెన్షన్ హాల్ ప్రారంభోత్సవం సందర్భంగా వారు గత 4 రోజుల నుంచి వివిధ రకాల పూజలు నిర్వహించారు. 8 జంట్ల పెళ్లిళ్లు జరిపిస్తున్నామని పెళ్లి కొడుకు పెళ్లి కుమార్తెకు నూతన వస్త్రాలు బంగారు తాళిబొట్టు మెట్టెలు ఇతర వస్తువులతో పాటు వారి బంధువులకు భోజనాలు ఏర్పాటు చేశామని కరువు సీమలో ఘనంగా పెళ్లి జరిపించడానికి ఎంతో మంది రైతులు చిన్నపాటి కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్న తరంలో తమకు ఎంత అవసరమైనంత సహాయం చేయడానికి ముందుకు వచ్చామని నూతన జంటలను శనివారం విచ్చేసి ఆశీర్వదించాలని గీతారామ్మోహన్ రెడ్డి కోరారు.

గురుకుల కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రమైన గుడిబండలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి శుక్రవారం అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మే 4వ తేదీన జరిగిన ఎంజెపీ ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన 55 మంది విద్యార్థులకుగాను 19మంది విద్యార్థులు తమ దరఖాస్తులను కళాశాలలో సమర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ లలిత, అధ్యాపకులు శివలింగప్ప,అర్చన,శీను,రాధ, బోధనేతర సిబ్బంది అశోక్ కుమార్,రవికుమార్,భాగ్యమ్మ పాల్గొన్నారు.

యోగాంధ్ర ఏర్పాట్లు పరిశీలించిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర-ధర్మవరం: జూన్ 10వ తేదీన కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడే యోగాంధ్ర కార్యక్రమాన్ని ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ క్రీడా మైదానాన్ని పరిశీలించారు. అనంతరం వారు పలు సూచనలను ఆర్డీఓకు సూచించారు. క్రీడా మైదానం శుభ్రత, అన్ని వసతులు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. క్రీడా మైదానం యోగ ఆంధ్రకు సరిపోయే విధంగా అన్ని ఏర్పాటు చేసేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని తెలిపారు. శుభ్రత పట్ల నిర్లక్ష్యం ఉండకుండా చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. ఆర్డీవో మహేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గోడౌన్ వద్ద పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయాలి : పట్టణంలోని బత్తలపల్లి రోడ్డు మార్కెట్ యార్డ్‌లో గల ఇవి ఎం గోడౌన్లు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ నెలవారి పర్యటనలో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో, అధికారులతో కలిసి తనిఖీ చేయడం జరిగింది. తొలుత ఈవీఎం గోడౌన్ పరిసర ప్రాంతాలను వారు పరిశీలించి, గోడౌన్‌కు వేసిన తాళాలను కూడా వారు పరిశీలించారు. అనంతరం గోడౌన్ రికార్డులను వారు పరిశీలించి సంతకాలు చేశారు. తదుపరి రిజిస్టర్లు కూడా తనిఖీ చేస్తూ, పోలీసుల భద్రత మరింత పటిష్టవంతంగా ఉండాలని సూచించారు. తాసిల్దారు, ఆర్డీవోలు అప్పుడప్పుడు తప్పనిసరిగా ఈవీఎం గోడౌన్ తనిఖీ చేయాలని సూచించారు. 24 గంటలపాటు భద్రత తప్పనిసరి అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తాసిల్దార్ నటరాజ్, ఈడిటి ఈశ్వరయ్య, ఎలక్షన్స్ సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ధర్మవరంలో చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరంలో చేనేత కస్టర్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఎన్నో వేల కుటుంబాలు చేనేత వృత్తి మీద ఆదర పడి బ్రతుకుతున్నాయి అని, వారికి శాశ్వత బ్రతుకుదెరువు కోసం చేనేత వ్యవస్థను కాపాడటంకోసం చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు శ్రీసత్య సాయి జిల్లాలో ఇద్దరు మంత్రులు వున్నా.. చేనేతలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వ పతకాలకు సంబంధం లేకుండా అందాల్సిన ముడిసరుకు రాయితీ ప్రతి నెల అందాల్సిన 2000రూపాయలు సంవత్సరం అయినా ఇంకా జామకాలేదు అని మండిపడ్డారు. ఇది ప్రభుత్వం వైఫల్యం కాదా అని ప్రశ్నించారు. కావున ఇప్పటికైనా ఈ మొద్దు ప్రభుత్వం మేలుకొని చేనేత వ్యవస్థ కు,చేనేత కార్మికుల కు న్యాయం చేయాలనీ,లేనియడల ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేనేతల పక్షాన నిరసన కార్యక్రమాలు చేపడతాం అని హెచ్చరించారు. ధర్మవరంలో మంత్రి సత్యకుమార్ ముందున్న ప్రధాన సమస్య లు చేనేత క్లస్టర్ ఏర్పాటు, ముడిసరుకు రాయితీ,. ఆర్ డి టిరెనివల్ వీటిని పరిష్కరించాలని లేనియడల ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే ప్రజాపోరాటయాత్రలో అఖిల పక్షాన్ని కలుపుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

భర్త మృతితో భార్య ఆకస్మిక మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని నాగుల బావి వీధికి చెందిన వీణ (48 సంవత్సరాలు) తన భర్త మృతి చెందిన తర్వాత అతని జ్ఞాపకాలు వీణను మరింత బాధకుగురిచేశాయి. దీంతో ఈనెల 24వ తేదీన తన భర్త వర్ధంతి రోజున అతని జ్ఞాపకాలు రావడంతో అధికంగా బాధపడుతూ, తీవ్ర వత్తిడికి గురి కావడంతో నిద్ర రాకపోవడంతో నిద్రలేమితో బాధపడుతూ ఆ రోజు రాత్రి నిద్రమాత్రలు అధికంగా మింగింది. నిద్ర మాత్రలు ప్రభావం వలన అపస్మానిక స్థితిలో ఉన్న తన తల్లిని తమ్ముడైన సంతోష్ ధర్మవరం ఆసుపత్రికి తీసుకువెళ్లగా మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 29వ తేదీ రాత్రి సమయంలో మృతి చెందింది. చైతన్య స్వరూపు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందని వన్టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

గీతా నగర్ ఇంట్లో చోరీ... పట్టణంలోని గీతా నగర్‌కు చెందిన పోలేపల్లి కోన సేకర గుప్తా ఇంట్లో గురువారం రాత్రి సమయంలో దొంగలు ఇంటికి తొలగించి, ఇంట్లో ప్రవేశించి రెండు లక్షల ఎనభై వేల రూపాయలు నగదు, 5.8 తులాల బంగారు ఆభరణములు దొంగలించుకొని వెళ్లిపోవడం జరిగిందని, ఆ కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందని వన్టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని సీఐ తెలిపారు.

రైతు సేవా కేంద్రాలకు వేరుశనగ విత్తనాలు

విశాలాంధ్ర-అమరాపురం :అమరాపురం మండలంలోని బసవనహళ్లి, ఆలదహళ్లి, అగ్రహారం గ్రామాల రైతు సేవ కేంద్రాలకు విత్తన వేరుశనగ రావడం జరిగింది. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలకు ముందస్తుగా వేరుశనగ స్టాకు నిలువ ఉంచడం జరుగు తుందని తెలిపారు. వచ్చేనెల ఐదు నుంచి విత్తన వేరుశనగ పంపిణీ ఉండ బోవచ్చు అని కచ్చితంగా వేసే రైతులు రైతు సేవ కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసి డబ్బు కట్టి తీసుకోవాలని తెలిపారు. ఒక సంచి ధర 1674 రూపాయలు ఉండగా మూడు సంచుల ధర 5022 రూపాయలుగా ఉంటుంది. దాదాపుగా మండలానికి రెండు వేల క్వింటాళ్లు రావాల్సి ఉండగా ఇప్పటివరకు 400 క్వింటాళ్లు మాత్రమే రావడం జరిగింది. మిగిలినవి త్వరలోనే అన్ని రైతు సేవ కేంద్రాలకు వస్తాయని తెలిపారు.

ఎంపీ నిధులతో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని కురబ వాండ్లపల్లి గ్రామంలో శ్రీ గాయత్రీ దేవి నూతన దేవస్థానం నిర్మాణానికి పార్లమెంట్ సభ్యుల నిధులనుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో శుక్రవారం భూమి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి , ఆయన సతీమణి కమలమ్మ ,దంపతులు, ఈ సందర్భంగా ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ గ్రామానికి గుడి బడి చాలా అవసరమని బడి విద్యను నేర్పితే, గుడి ఆధ్యాత్మిక చింతన నేర్పుతోందని, మానసిక ప్రవర్తనకు గుడి ఎంతో ఉపయోగపడుతుందని దైవచింతనతో ప్రజలు మానసిక ఉల్లాసంగా మారుతారని ఆయన తెలిపారు, ఆయనతోపాటుగా స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ మహిళల హాకీ జట్టు ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-ధర్మవరం: జూన్ 1వ తేదీ ఆదివారం ఉదయం 9గంటలకు ధర్మవరం హైస్కూల్ గ్రౌండ్ నందు సత్యసాయి జిల్లా జూనియర్ మహిళల హాకీ జట్టు ఎంపికలు జరుగునని హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ జిల్లా అసోసియేషన్ సెక్రటరీ బి.సూర్య ప్రకాష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడు తూ ఇక్కడ ఎంపికైన జూనియర్ మహిళల జట్టు, హాకీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జూన్ 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు భీమవరంలో జరుగు 15వ రాష్ట్రస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. తదుపరి అక్కడ ప్రతిభ కనపరిచిన క్రీడాకారిణిలను ఆగస్టు 1వ తేదీ నుండి 11వ తేదీ వరకు కాకినాడలో జరగబోవు 15వ జాతీయస్థాయి జూనియర్ మహిళల హాకీ పోటీలలో పాల్గొనే హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారు అని తెలిపారు. ఈ ఎంపిక పోటీలలో పాల్గొనబోవు మహిళా క్రీడాకారిణిలు 01-01-2006 తర్వాత జన్మించి ఉండాలని, క్రీడాకారిణిలు తమవెంట ఆధార్ కార్డ్,బర్త్ సర్టిఫికెట్ (జనన ధ్రువీకరణ పత్రం) తీసుకురావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల హాకీ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రోగులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో రోగులకు, సహాయకులకు 380మందికి భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేసినట్లు కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సేవాదాతగా శ్రీ సత్య సాయి సేవా సమితి వారు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పుట్టపర్తి బాబా ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం మాకెంతో సంతోషంగా, తృప్తిగా ఉందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదుపరి గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్లు కూడా పంపిణీ చేసినట్టు వారు తెలిపారు. సేవా దాతల సహాయ సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు సేవాదాతలుగా రావాల్సిన మన వారు సెల్ నెంబర్ 9966047044కు గాని 9030444065కు గాని సంప్రదించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి చేస్తున్న ఈ సేవలు ఎంతోమందికి స్ఫూర్తిని ఇస్తాయని, గ్రామీణ పట్టణ ప్రాంతాల పేద రోగులకు ఇది ఒక మంచి అవకాశం అని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహణ చేయడం పట్ల వారు సిబ్బంది తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

భూములు పోయినా నష్టపరిహారం రాలేదు..!

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారికి భూములు కోల్పోయిన రైతులు ఐదవ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా కదిరిలో జరుగుతున్న జిల్లా కిసాన్ మోర్చా విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేసినటువంటి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమార్ స్వామి దృష్టికి తీసుకెళ్ల అగ్రికల్చర్ రీసర్చ్ కో క్రైనర్ సోమల ప్రకాష్ నాయుడు తో పాటు భూములు కోల్పోయిన రైతులతో ముఖాముఖి కలిసి భూములు కోల్పోయిన రైతులకు మంత్రి సత్య కుమార్ దృష్టికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతులకు నాణ్యమైన పరిహారం ఇప్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్,జోనల్ సెక్రెటరీ శరత్ కుమార్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉత్తమ రెడ్డి, జిల్లా కార్యదర్శి సుదర్శన్,భూములు కోల్పోయిన రైతులు, మహిళా రైతులు, హనుమంతు, ముని కుమార్,సనత్ కుమార్, విశ్వనాథ్ నరేష్,రాజేంద్ర,రాజేష్, జై చంద్ర, నారాయణస్వామి, రైతులు పాల్గొన్నారు.

బలిజ కళ్యాణ మండపం నూతన కమిటీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బుగ్గ పెద్ద పెద్దన్న రోశమ్మ బలిజ కళ్యాణమండపంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా జెర్రీ సుబ్రహ్మణ్యం, సభ్యులుగా ఎంబా లింగన్న, ఏరే శ్రీనివాసులు, గాండ్ల మహేష్, సాగా సురేష్, అంబారపు శ్రీనివాసులు, సోలిగాళ్ళ చిన్న వెంకటేశులు, సంకు పవన్ కుమార్, కొండమీద రాయుడు లనుఎన్నుకున్నారు. నూతన కమిటీ వారు మాట్లాడుతూ బలిజ కళ్యాణ మండపం అభివృద్ధికి తాము కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు చలపతి, సత్రశాల అశ్వత్ నారాయణ, పాకాల అశ్వత నారాయణ, రుద్రా రవి, పుట్లూరు నరసింహులు, రవి, శ్రీనివాస్, కుమ్మర సుబ్రహ్మణ్యం, గుద్దిటి మురళి, గుద్దిటి అరవిందబాబు, లక్ష్మీనారాయణ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వేయర్, ప్రైవేట్ సర్వేయర్లకు సంజాయి నోటీసులు జారీ..

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలో పనిచేసే మండల సర్వేయర్‌తో పాటు ప్రైవేట్ సర్వేయర్లకు ఇంచార్జ్ తహశీల్దార్ కరుణాకర్ సంజాయిషి నోటీసులు జారీ చేస్తున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. విశాలాంధ్ర పత్రికలో శుక్రవారం ఇష్టానుసారంగా సర్వేలు ప్రైవేటు సర్వేయర్ పెత్తనం రెవిన్యూ అధికారుల దాసోహం అనే శీర్షిక ప్రచురితం కావడం విధితమే. ఈ విషయంపై డిప్యూటీ తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ సదరు ప్రైవేట్ సర్వేయర్ కు మా కార్యాలయానికి ఎటువంటి సంబంధం లేదని మండల సర్వేయర్ కూడా అతనిని వెంటబెట్టుకొని సర్వేలు చేయడం పద్ధతి కాదని ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని ఇప్పటికే పలువురు గ్రామ సచివాలయంలో పనిచేసే రెగ్యులర్ సర్వేయర్లు కూడా ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదులు కూడా చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని మండల సర్వేయర్ కు ప్రవేట్ సర్వేయర్లకు సంజాయిషీ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని. వారిచే వివరణను నివేదికల రూపంలో జిల్లా ఉన్నతాధికారులకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఎంపీడీవో కార్యాలయం మరమ్మత్తుకు చర్యలు

విశాలాంధ్ర - అగళి : మండల పరిషత్ కార్యాలయం మరమ్మత్తుకు చర్యలు చేపట్టుతునట్లు జడ్పీటీసీ ఉమేష్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని అయన ఛాంబర్‌లో శుక్రవారం పంచాయతీ రాజ్ ఇంజనీర్ రామాంజినేయులు మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయ భవనం పైకప్పు మరమ్మత్తులు పెయింటింగ్, దెబ్బతిన్న కిటికీలు, డోర్ల మరమ్మత్తు అలాగే సమావేశపు హాల్‌లో కుర్చీలు, టేబుల్లు స్టేజ్ తదితర వాటి సంబందించి అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపడానికి చర్యలు చేపట్టారు. జిల్లా పరిషత్ నిధులు కింద నరసంభూది, అగళి, ఆలూడి, పి.బ్యాడిగేరా, మధూడి ఇనగాలూరు, కోడిపల్లి గ్రామాల్లో మంజూరైనా రూ.34 లక్షల సీసీ రోడ్డు నిర్మాణం పనులను వెంటనే ప్రారంభించాలని ఇంజనీర్ రామాంజినేయులు తెలిపారు. మండలంలోని ఎస్‌సి కాలనీలో కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జడ్పీటీసీ ఉమేష్ సూచించారు. ఈకార్యక్రమంలో ఏపీవో మంజునాథ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శిల్ప కెంచుయాదవ్, మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, నాయకులు రాజు ఫీల్డ్ అసిస్టెంట్ రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పేరుతో అవార్డు ఇవ్వడం సంతోషదాయకం

విశాలాంధ్ర - హిందూపురం : లెజెండ్ పద్మభూషణ్ బాలయ్య బాబుకు నెల తిరగకుండానే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా సినీ రంగంలో అవార్డులు ప్రకటించడం ఆ అవార్డులు కూడా ఎన్టీఆర్ సినీ అవార్డుల పేరట ఇవ్వడం చాలా సంతోషదాయకమని నందమూరి నటన రాజకీయ వారసుడు అందాల నటుడు యువరత్న నటసింహం పద్మభూషణ్ బాలయ్య బాబుకు అవార్డు దక్కడం అందరికీ ఆనందోత్సాహమని మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ. రమేష్ కుమార్, నియోజవర్గ సమన్వయకర్త. శ్రీనివాస రావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య తదితరులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినీ అవార్డులు ప్రకటించి, ఎన్టీఆర్ సిని అవార్డును నందమూరి బాలకృష్ణ పేరు ప్రకటించడం పట్ల హిందూపురం నందమూరి అభిమానులు, తెలుగు దేశం పార్టీ శ్రేణులు సంతోషంగా సంబరాలు జరుపు కున్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి సంతోషం వ్యక్తపరిచారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి, ఆల్ ఇండియా ఎన్.బి.కె ఫ్యాన్స్ కన్వీనర్ నంబూరి సతీష్, ఎమ్మెల్యే పిఏ. బాలాజీ, రాష్ట్ర ఎస్సీ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వివాహిత మృతి

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల పరిధిలోని యాదాలంకపల్లి గ్రామానికి చెందిన పార్వతి 37 అనే వివాహిత పురుగుల మందు తాగి మృతి చెందినట్లు ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు యాదాలంక పల్లి గ్రామానికి చెందిన వివాహిత ఈనెల 21వ తేదీన కుటుంబ వ్యక్తిగత కారణాలు, కుటుంబ కలహాలు వలన జీవితంపై విరక్తి చెంది క్షణికావేశంలో వేరుశనగ పంట కోసం తీసుకువచ్చిన పురుగుల మందు తాగడంతో వెంటనే గమనించిన బంధువులు అనంతపురంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వివాహిత తల్లి లింగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ప్రభుత్వ భూమిలో తవ్వకాలు చేపట్టరాదు

విశాలాంధ్ర-కదిరి: ప్రభుత్వ భూములు ఎటువంటి తవ్వకాలు చేపట్టరాదని ఆర్డీవో వివిఎస్ శర్మ, ఇంచార్జ్ తాసిల్దార్ ఈశ్వర్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కుమ్మర వాండ్ల పల్లె సమీపంలో కదిరి కొండ చుట్టూ పక్కల పరిశీలన చేశారు. ప్రభుత్వ భూములు ఎటువంటి తవ్వకాల్లో కట్టడాలు చేసిన ఎడల చెత్త రీత్యా 1982 చట్టం మేరకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు,శనివారం 31, మే 2025

ఘనంగా అహల్యాబాయ్ హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం బిజెపి ఆధ్వర్యంలో పుణ్య శ్లోక అహల్య బాయ్ హెూల్గర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తోలుత పట్టణం లోని గాంధీనగర్ చౌడమ్మ దేవాలయం నుంచి ఎన్టీఆర్ సర్కిల్, కళా జ్యోతి సర్కిల్, గర్ల్స్ హై స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్, నియోజకవర్గ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ పుణ్య శ్లోక అహల్య బాయ్ హెూల్గర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా ముఖ్యంగా పట్టణాలతో పాటు ముఖ్యంగా దేవాలయాల్లో ఆవిడకు ఇవాళ అర్పించే కార్యక్రమంతో పాటు అహల్య బాయ్ నిర్మించిన శ్రీశైలం పుణ్యక్షేత్రంలో కూడా కార్యక్రమం ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమానికి మంత్రి సత్య కుమార్ కూడా పాల్గొంటారని తెలిపారు. అహల్య బాయ్ హెూల్గర్ అంటే ఒక సుపరిపాలనే కాదు ఈ దేశంలో ఆధ్యాత్మిక వైభవాన్ని భారతదేశ ఆత్మని పున ప్రతిష్ట చేసిన దిశాలి అని ఆవిడ ఒక మాతృమూర్తి ఆవిడ ఒక పవిత్రమైన జీవితం ప్రజల్లోకి తీసుకెళ్లి గొప్ప పని స్వయంగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకెళ్తున్నారని తెలిపారు. ఆమె పరిపాలన సమర్ధత, ధర్మపరమైన దృక్పథం, ప్రజా సేవ పట్ల ఉన్న నిబద్ధత భవిష్యత్ తరాలకు ఆదర్శం. మహిళా సాధికారతకు ఆమె ప్రవేశ పెట్టిన మార్గం అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉత్తమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శ న్, అనంతపురం మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారా యణ యాదవ్, పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖ, రూరల్ అధ్యక్షులు జి .చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల అధ్యక్షులు అధ్యక్షులు భాస్కరు, రాము, అంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 38వ, 39వ వార్డు ల్లో ప్రజల సమస్యలను స్వయంగా పరిశీలిం చిన - మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పట్టణంలోని 38వ వార్డు, 39వ వార్డు మరియు తారకరామపురం ప్రాంతాల్లో తలెత్తు తున్న ప్రజా సమస్యలపై మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు చొరవగా స్పందిం చారు. వారు ఈ ప్రాంతాలకు చెందిన ప్రజ లు ఎన్డీయే కార్యాలయాన్ని సందర్శించి తమ భౌతిక సమస్యలను ఆరోగ్యశాఖ మంత్రి నాయకత్వానికి తెలియజేశారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థలో ఉన్న లోపాలు, పాడైన రహదారులు, నిరంతర విద్యుత్ అంతరా యాలు వంటి సమస్యలను వారు ప్రస్తావిం చారు. ప్రజల వినతులను స్వీకరించిన హరీష్ బాబు, ఉదయం స్వయంగా 38వ వార్డు, 39వ వార్డు, తారకరామపురం ప్రాంతాలకు వెళ్లి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశీలన అనంతరం హరీష్ బాబు సంబం ధిత అధికారులతో తక్షణమే మాట్లాడి, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ వంటి అంశాల్లో త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకునేలా చొరవ తీసు కుంటున్నట్లు తెలిపారు. ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను సీరియస్‌గా పరిగణనలోకి తీసుకు ంటామని తెలిపారు. ఇలాంటి సమస్యలపై ఎన్డీఏ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయ న కోరారు. ప్రజల అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాలే మంత్రి మొదటి ప్రాధాన్యత అని ఈ సందర్భంగా హరీష్ బాబు స్పష్టం చేశారు. మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, జూటూరు వెంకటేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వోను ఘనంగా సత్మానించిన డాక్టర్లు

విశాలాంధ్ర-కదిరి టౌన్: శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఫైరోజ్ ను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కదిరి అధ్వర్యంలో ప్రైవేట , ప్రభుత్వ డాక్టర్లు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కదిరి ప్రభుత్వ వైద్యశాల సమావేశ మందిరంలో డాక్టర్లతో సమావేశము నిర్వహించినారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ సత్యసాయి జిల్లా నందు జననాల ధ్రువీకరణ సరైన పద్ధతిలో ఎలా నిర్వహించాలన్నారు. మగ, స్త్రీ జననాల సంఖ్యపై అవగాహన కల్పించారు., అలాగే అనధికార అబార్షన్లు నిర్వహించే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పర్మిషన్ లేకుండా క్లినిక్ నిర్వహిస్తే తప్పకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాకాలం ప్రారంభమైంది సీజన్ వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశాలు ఉంటాయని ప్రజలకు డాక్టర్లు అందుబాటులో ఉండి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డియం హెచ్ ఓ డాక్టర్. నాగేంద్ర నాయక్, బాబా ఫక్రుద్దీన్, డాక్టర్ శంకరయ్య, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ మదన్ కుమార్, డాక్టర్ సతీష్, డాక్టర్ హుస్సేన్, డాక్టర్ భాస్కర్ నాయక్, డాక్టర్ అశోక్ కుమార్ రెడ్డి, డాక్టర్ మారుతి, ప్రసాద్ డాక్టర్, విజయ్ డాక్టర్ ముస్తఫా డాక్టర్ తన్వీర్ డాక్టర్ ప్రమీల డాక్టర్ అపర్ణ లు పాల్గొన్నారు.

రాయలసీమ దళిత సంఘం పట్టణ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-గుంతకల్లు: అన్నదాన వర్గాల ప్రతి ఒక్కరిని కలుపుకొని వారి సమస్యలు మన సమస్యలుగా ముందుండి పోరాడాలని అనంతపురం జిల్లా యువజన అధ్యక్షులు బందారు సురేంద్ర బాబు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రతి ఒక్కరినీ కలుపుకొని వారి సమస్యలు మన సమస్యలుగా ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న దాడులు అరాచకాలు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులుకు భంగం కలుగుతున్నాయినీ అన్నారు. దళితుల కోసం, మనకి ప్రభుత్వం నుంచి రావలసిన ప్రతి ఒక పథకం, రుణాలు, కోసం పోరాటాలు చేయాలని పిలుపుని చ్చారు. అనంతరం రాయలసీమ దళిత సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు తగరం రామాంజనేయులు ఆదేశాల మేరకు అలాగే క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఎగ్గుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు గుంతకల్ టౌన్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. గుంతకల్ టౌన్ ప్రెసిడెంట్‌గా మణిశంకర్, వైస్ ప్రెసిడెంట్ గా పవన్ కుమార్, జనరల్ సెక్రెటరీ పవన్ కుమార్ ను, కోశాధికారిగా ఎం కళ్యాణ్ కుమార్, మరి కొంతమందిని నూతన సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాయలసీమ దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధిగ్రస్తురాలుకి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గుంతకల్లు: టీడీపీ నాయకులు కానీ కార్యకర్తలు గాని ఏసమస్య వచ్చినా టిడిపి పార్టీ వారి సమస్యలను తీర్చడానికి ముందుంటుందని గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30వ వార్డ్ కౌన్సిలర్ చాముండేశ్వరి కి కిడ్నీ సంబంధిత అనారోగ్యం, తో బాధపడుతున్నారని ఈ విషయం తెలుసుకు న్న గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి వారి గృహానికి వెళ్లి ఆమెకు మనోధైర్యాన్ని కల్పించి 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తూ ఆరోగ్యం కుదుటపడే వరకు ప్రతినెల పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం ద్వారా అందే ఎలాంటి సహాయాన్ని అయినా మీకు అందేలా చూస్తానని వారికి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి బందారు ఆనంద్, నాయకులు తలారి మస్తానప్ప, గోవిందు, కాంట్రాక్టర్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కోటా స్కూలు వద్ద గల స్థూపం నందు సిఐటియు జెండా ఆవిష్కరణను సిఐటియు నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ జే.వి.రమణ, కో కన్వీనర్స్ టి అయూబ్ ఖాన్, ఎల్ ఆదినారాయణ మాట్లాడుతూ మన దేశంలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం, కార్మిక హక్కులు కాపాడడం కోసం కనీస వేతన చట్టం అమలు కోసం 1970 మే 30 తారీఖున పశ్చిమ బెంగాల్లో జాతీయ కార్మిక సంఘం "సిఐటియు" ఏర్పడినదని అప్పటినుంచి ఇప్పటివరకు నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహి స్తున్న సంఘం సిఐటియు సంఘం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ హైదర్ వలీ, ఏ మారుతి ,డి చంద్రకళ, పోతక్క, బాబు, చెన్నకేశ వులు,ఓలప్ప,రమణమ్మ,బొగ్గు నాగరాజు శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

ఉచిత ఉర్దూ డీఎస్సీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-గోరంట్ల: ఆంధ్రప్రదేశ్ మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సిఇడిఎం తయారుచేసిన ఉచిత ఉర్దూ డిఎస్సి మెటీరియల్‌ను స్థానిక జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ ఐన ఫై రోజు అహమ్మద్ ద్వారా అందించారు, ఈ కార్యక్రమంలో ఉర్దూ డీఎస్సీ ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఉచితంగా అందించారు, ఈ సందర్భంగా ఫైరో జ్ అహ్మద్ మాట్లాడుతూ కష్టపడి చదివి ఉర్దూ టీచర్లుగా రావాలని ఈ ఉచిత మెటీరియల్ సద్వినియం చేసుకోవాలని ఆయన కోరారు, ఈ సందర్భంగా సిఇ డి ఎం డైరెక్టర్ కు అందరు అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ పాఠశాలల జనరల్ సెక్రెటరీ అయిన గౌస్ బాషా, టీచర్ హిదాయ తుల్లా తో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైసీపీ ఎంపీటీసీలకు నిధులు ఇవ్వండి

విశాలాంధ్ర-గోరంట్ల: జిల్లాలో ఎక్కడ లేని విధంగా గోరంట్ల మండలంలో అగ్రభాగం వైసీపీ ఎంపీటీసీలే గెలుపొందారని అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైసిపి సభ్యులకు ప్రభుత్వం ద్వారా విడుదలైన 85 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులలో భాగంగా పనులు కేటా యించకుండా ఏకపక్షంగా ఒకరిద్దరికే కేటాయిం చాలని చూస్తున్నారని తప్పనిసరిగా వైసీపీ సభ్యుల కు కూడా అధికారులు పనులు కేటాయించి నిధులు విడుదల చేయాలని మాజీ మంత్రి శ్రీ సత్య సాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషాశ్రీ ఎంపీడీవో కార్యాలయం చేరుకొని ఎంపీడీవో నరేంద్ర కుమార్‌ను కోరారు. ఇప్పటికే పనులు కేటాయించకపోవడంతో గత రెండు సార్లు మండ ల సర్వసభ్య సమావేశాలను కూడా హాజరు కాకుండా బహిష్కరించడంతో కోరం లేక వాయి దా పడిన విషయం కూడా గుర్తు చేశారు,గోరంట్ల మండలంలో వైసీపీ ఎంపీటీసీ సభ్యులు ఉన్నారని ఏకపక్షంగా నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నారని ఇలాం టి పద్ధతి మార్చుకోవాలన్నారు. గోరంట్ల మండల పరిషత్‌లో 22 మంది సభ్యులు ఉండగా అందు లో ప్రస్తుతం 21 మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలే ఉన్నారని, ఎంపీపీ, ఇద్దరు వైస్ ఎంపీపీ సైతం వైసీపీ వాళ్లేనని అలాంటి తరుణం లో మండల పరిషత్ కింద మంజూర్యే నిధులు మా సభ్యులకు ఎందుకు ఇవ్వరని మాజీ మంత్రి ప్రశ్నించారు, ఎంపీడీవో కార్యాలయానికి ఆమెతో పాటు ఎంపీపీ ప్రమీల మూర్తి, ఎంపిటీసీ ఓబుల రెడ్డి, మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్, జిల్లా అధికార ప్రతినిధి మేదర శంకర, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, బాలన్న గారి పల్లి పోతుల రామకృష్ణారెడ్డి,ఎంపీటీసీలు ఓబుల్ రెడ్డి, సోమశేఖర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, కురుబ సత్యనారాయణ, జొన్న ఆంజనేయులు, సర్పంచ్ శివానంద, హేమ సుందర్ రెడ్డి, గంగంపల్లి వెంకట రంగారెడ్డి, నీలే రంగారెడ్డి, పులేరు సురేష్ రెడ్డి,మిలట్రీ భాషా,సర్పంచ్ వాసు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహానాడు సూపర్ సక్సెస్

విశాలాంధ్ర-పెనుకొండ: చరిత్రలో నిలిచిపోయేలా కడప గడపలో నిర్వహించిన టీడీపీ కడప మహానాడు సూపర్ సక్సెస్ అయ్యిందని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఆనందం వ్యక్తంచేశారు. మహానాడు విజయవంతానికి కృషి చేసిన టీడీపీ ఉమ్మడి కడప జిల్లా నాయకులకు, కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. కడప మహానాడు విజయంతం కావడంతో, గురువారం నగరంలోని ఓ హెూ టల్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి రాంప్ర సాద్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర టీడీపీ నాయకులతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. కడప మహానాడు విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ఆమె పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. చరిత్రలో నిలిచిపో యేలా కడప గడపలో టీడీపీ మహానాడు సూపర్ సక్సెస్ అయ్యిందన్నారు. ఉమ్మడి కడప జిల్లా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా, సమన్వయంగా మహానాడును దిగ్విజ యంగా నిర్వహించారు. మహానాడు నిర్వహణకు నియమిం చిన 13 కమిటీ సభ్యులు కూడా ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు. మహానాడు విజయవంతమవ్వడంలో తాను కూడా భాగస్వామ్యం కావడం అదృష్టమన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది... చేస్తుందీ కూడా సీఎం చంద్రబాబునాయుడేనన్నారు. రాయలసీమ అభివృద్ధిపై . సీఎం చంద్రబాబుకు ప్రత్యేక విజన్ ఉందన్నారు. రాయలసీ మలో 2019 వరకూ టీడీపీ హయాంలో రూ.13 వేల కోట్లను నీటిపారుదల ప్రాజెక్టులకు ఖర్చు చేశామన్నారు.

కడప గడ్డ టీడీపీకి అడ్డా : రాయలసీమ అభివృద్ధి టీడీపీతోనని, రక్తం పారేచోట అభివృద్ధి బాటలు వేయిస్తున్నామని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పేర్కొన్నారు. టీడీపీ మహానాడు విజయంతం కావడంతో కొన్ని దుష్టశక్తులు కుమిలిపోతున్నాయన్నారు. కడప తమ గడ్డ అని నిన్నటి భీరాలు పలికిన కొందరికి నిన్నటి మహానాడుతో భ్రమలు తొలిగిపోయాయయన్నారు. టీడీపీకి కడప గడ్డ అడ్డా అని మంత్రి సవిత స్పష్టంచేశారు.

వైసీపీ బలోపేతానికి కృషి చేద్దాం

విశాలాంధ్ర-అమరాపురం: మడకశిర నియోజక వర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపే దానికి స్థానిక నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి ఈరలక్కప్ప పేర్కొన్నారు. శు క్రవారం మండల పరిధిలోని గౌడనకుంట చెరువు ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద పార్టీ అనుబంధ కమిటీల ఏర్పాటుపై మండల వైకాపా నాయకులు కార్యకర్తల సమావేశం మం డల వైకాపా అధ్యక్షుడు త్రిలోక్ నాథ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా వైకాపా ఇన్చార్జి ఈరలక్కప్పపాల్గొన్నారు. ఇంచార్జ్ మాట్లాడుతూ తను జగన్మోహన్ రెడ్డి మనిషినని కార్యకర్తలు నాయకులు ఏ సమ యంలో నైనా తనకు సమాచారం అందిస్తే ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. సమిష్టి కృషి ద్వారా రాబోవు సంస్థాగత ఎన్నికల్లో విజయం సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకు ండా తుంగలో తొక్కి ప్రజలను మోసగిస్తున్నట్లు ఆరోపించారు. దీన్ని ప్రజల్లో తీసుకెళ్లడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానికంగా నాయ కులు విభేదాలకు పోకుండా జగన్మోహన్ రెడ్డిని దృష్టిలో ఉంచుకొని పనిచేయాలని సూచించారు. నియోజకవర్గ రాష్ట్ర కమిటీ లో మండలానికి ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. వైకాపా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు మాట్లాడు తూ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీని బలోపేతం చేద్దామని సూచిం చారు. అవకాశవాద రాజకీయాలు వద్దని పార్టీ కోసం పనిచేసే వారికే పదవులు కట్టబెట్టాలని ఇన్చార్జికు సూచించారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి సహకరిస్తానని వైకాపా శ్రేణులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఈరన్న ముఖ్య నాయకులు నారాయణ, ఎంపీటీసీలు నాగభూషణ్ ,హనుమంతరాయ, నారాయణ గౌడ్,కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీరక్యాతరాయ ప్ప, ఎస్సీ సెల్ వైకాపా నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివకుమార్ ,జీకే మూర్తి సురేష్ , వైస్ ఎంపీపీకృష్ణమూర్తి, మాజీ డైరెక్టర్లు ఎంపీటీసీలు నారాయణ కెంచప్ప, మంజునాథ్, నాగభూషణ్, సర్పంచ్ సదానంద్ గౌడ్, సీని యర్ నాయకులు ప్రసాద్,తిప్పేస్వామి, అనిల్ కుమార్, మూర్తి ,దేవరాజు, శివరం మంజు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్,, లోకేష్, రతఈరన్న, ఓబులేష్, జగదీష్ ,శివ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉండే నాయకులకు పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

కేంద్రమంత్రిని కలసిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

విశాలాంధ్ర - అగళి : కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌ని శుక్రవారం బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మర్యాదపూ ర్వకంగా కలిశారు. మంత్రి ఛాంబర్‌లో సీతరామన్‌ను విష్ణువర్ధన్ రెడ్డి కలిసి బొకేను అందించారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితు లపై చర్చించినట్లు తెలిపారు.వివిధ సమస్యలను విష్ణువర్ధన్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

మాజీ ఎమ్మెల్యేని సన్మానించిన నాయకులు

విశాలాంధ్ర-కొత్తచెరువు: పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే డి.శ్రీధర్ రెడ్డిని, ఆయన పార్టీ కార్యాలయంలో వైసీపీ మండల నాయకులు కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. వైసిపి రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా మహాలక్ష్మి నియమించినందుకు నూతన మండల కమిటీని నియమించినందుకు ఆయనకు అభినందనలు తెలిపి శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్టీ మండలములో బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారికి సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి వైసీపీ నాయకులు దాల్మిల్ సూరి, వాల్మీకి శంకర్, రఫీ, లక్ష్మీదేవి, వడ్డే నారాయణ ,పూజారి పెద్దన్న, ఎస్ రామాంజనేయులు, యుగంధర్, హనుమంత రెడ్డి, తిప్పారెడ్డి, అలివేలమ్మ, శ్రీనివాసులు, పెయింటర్ కేశవ, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్‌లో 700 రోజుల గా భోజనం ఏర్పాటు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో నిరుపేదలకు ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ ద్వారా పెనుకొండ లోని ఎన్టీ ఆర్ సర్కిల్ వద్ద 700వ రోజు లగా అన్నా క్యాంటీన్ ద్వారా భోజనం ఏర్పాటుచేసిన బీసి సంక్షేమం, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమం, చేనేత , జౌళి శాఖా మంత్రి సవితమ్మ . గత వైయస్సార్ ప్రభుత్వం పేదలకు 5రూపాయలకే భోజనము ఏర్పాటు చేస్తున్న అన్నా క్యాంటీ న్లను మూసి వేయడం ద్వారా పేదలు ఎంతోమంది ఆకలి తీర్చుకోవ డానికి ఎంతో ఖర్చు చేసేవారు అలాగే వారి సంపాదన తిండికి సరిపోతే కూలీ డబ్బులు మిగిలేవి కావని పేదలు బాగుపడాలనే ఉద్దేశంతో కడప నిండుగా అన్నము తినాలనే ఉద్దేశంతో అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో నారా లోకేష్ అడుగుజాడల్లో నడుస్తు న్నటువంటి మాకు అన్న క్యాంటీన్ నిర్వహించి నాణ్యమైన భోజనాన్ని ఐదు రూపాయలకే అందిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్లు పుస్తకాల అమ్మకాలు కొనసాగిస్తున్నారని వాటిపైన చర్యలు తీసుకోవాలని. ఏఐఎస్‌ఓ రాష్ట్ర కన్వీనర్ నిరంజన్, సత్యసాయి జిల్లా టిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రతిభ భారతి, ఏఐఎస్ఫి రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులకు సంబంధించిన విద్యా సామాగ్రిని అమ్మకూడదని ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. అయినా ఈ నిబంధనలను పాటించకుండా యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులతో పుస్తకాలకు యూనిఫామ్‌కు ఆదిక డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఆయా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కూడా సక్రమంగా లేవన్నారు. ఎంఈఓలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్న పాఠశాలల పైన వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. కొంతమంది ఎంఈఓలు కొన్ని సంవత్సరాల నుండి అక్కడే విధులు నిర్వహిస్తున్నందున పలు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి ఆయా పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అనంతరం వృత్తివిద్దల జిల్లా అధికారి లాజర్‌కి, వినత పత్రం అందజేశారు.

మారెమ్మ దేవి ట్రస్ట్‌కి విరాళం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి శ్రీ మారెమ్మ దేవాలయం మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవిరాజు స్వామి ,ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వృద్ధులు, అనాథ పిల్లల కోసం అమ్మ అనాధ శరణాలయం నూతనంగా నిర్మిస్తున్నారు, అందు లో భాగంగా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లికి చెందిన రిటైర్డ్ లైన్మెన్ రామ్మోహన్ రెడ్డి నాగమల్లేశ్వరి నవీన్ రెడ్డిలు అనాధ శరణా లయం కోసం కీర్తిశేషులు గుజ్జుల పోలీస్ అంకిరెడ్డి మునెమ్మ, కుదు ముల ముని రెడ్డి సుబ్బమ్మ వారి జ్ఞాపకార్థం శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ దేవి రాజు స్వామి చేతుల మీదుగా 5,00116 లక్షల రూపా యలు విరాళం అందజేశారు. అనంతరం దాతలు రామ్మోహన్ రెడ్డి నాగమల్లేశ్వరి నవీన్ రెడ్డిలకు శ్రీ మారెమ్మ దేవి ఆలయం తరఫున డాక్టర్ బి.దేవిరాజు స్వామి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరిం చారు. దాతలు వారు వారి కుటుంబ సభ్యులకు శ్రీ మారెమ్మ దేవి ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు దేవిరాజ్ స్వామి తెలిపారు. అనంతరందేవాలయమునకు వచ్చిన భక్తులకు రామ్మోహన్ రెడ్డి నాగమల్లేశ్వరి నవీన్ రెడ్డి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పుటక శంకర, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల కేంద్రంలో సిఐటియు 54 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.శుక్రవారం భగత్ సింగ్ ఆటో స్టాండ్ వద్ద సిఐటియు జెండాను మండల సిఐటియు ,సిపిఎం,రైతు సంఘాల నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం జరుపుకున్నప్పటికీ కార్మిక సంఘం ఐక్యతకు,అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సిఐటియు 1970లో ఏర్పడిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు,సిపిఎం నాయకులు గంగిరెడ్డి,మల్ రెడ్డి,బావాజీ, తదితరులు పాల్గొన్నారు.

నారాయణ సేవలో గర్భవతులకు అన్నదానం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ ప్రభుత్వ హాస్పిటల్‌కు వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి గర్భిణీ స్త్రీలకు వారి సహాయకులకు అనారోగ్యంతో వచ్చిన వారికి ఆరోగ్య కార్యకర్తలకు నారాయణ సేవలో భాగంగా 120 మందికి అన్నదానం, అరటి పండ్లు, వాటర్ ప్యాకెట్లు ,అందజేసి నారు. ఈ కార్యక్రమానికి గీతాన్స్ జన్మదిన సందర్భంగా వీరి యొక్క తల్లిదండ్రులు వీణ కుమారి భర్త సాయి శశిధర్ దంపతులు సహకరించి, వీరితోపాటు వీరి యొక్క కుటుంబ సభ్యులు సేవలో పాల్గొని సేవలు అందించి, మాకు సేవా భాగ్యాన్ని కలుగజేసినారనీ, చిరంజీవి గీతాన్స్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సేవా కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ భగవాన్ బాబా వారి యొక్క అనుగ్రహ ఆశీస్సులు నిండుగా కలిగి ఉండాలని కోరుకుంటున్నా మనీ శ్రీ సత్య సాయి సేవ సమితి తాలూకా అధ్యక్షులు శంకర్ తెలిపారు.

మాజీ సీఎంను కలిసిన యువ నాయకులు

విశాలాంధ్ర-గోరంట్ల: వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి వైసీపీ క్యాంపు కార్యాలయంలో గోరంట్ల మండలంలోని పులేరు గ్రామానికి చెందిన వైసీపీ యువ నాయకులు సురేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో కలవడం జరిగిందన్నారు. పులేరు పంచాయతీలోని పలు సమస్యలు, రాజకీయ పరిస్థితులపై అధినేత దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింద న్నారు. వైసీపీ నాయకుడు వాలంటరీగా పనిచేసిన సి.ఆంజనేయులు గత నెల రెండు నెలల క్రితం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆకస్మికంగా చనిపోయాడని దీంతో పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని అధినేతకు కోరినట్లు తెలిపారు. దీంతో స్పందించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తప్పనిసరిగా పార్టీకి కష్టపడిన వారికి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని కుటుంబాలను కూడా ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధినేత జగన్‌ను కలిసిన వారిలో పులేరు పంచాయతీలోని వైసీపీ నాయకులు ఉపసర్పంచ్ శ్రీనివాసులు, రాణా ప్రతాప్ సింగ్, రామిరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, అంజి, మిల్ట్రీ భాషా, నర్సిరెడ్డి, నాగప్ప, గంగాద్రి, ఈశ్వర్ యాదవ్, రాము, సాయి కృష్ణ తదితరులు కలిసినట్లు తెలిపారు.